ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

● మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్, జూలై 30 : ధ్యానం చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతోమేలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. హార్ట్‌ఫుల్‌నెస్ రామచంద్ర మిషన్ అంతర్జాతీయ ఆధ్యాత్మిక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయ కల్యాణ మండపంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత ధ్యాన శిక్షణ శిబిరానికి చిట్టెం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత ధ్యాన శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. దీంతో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఆంజనేయులు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రోత్సాహం అందించాలి

● పేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడుతున్న పేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట, జూలై 30 : గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ప్రోత్సాహం అందించాలని పేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి కోరారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో ఆమె మాట్లాడారు. జిల్లాలో రెజ్లింగ్ క్రీడ ల్లో అమ్మాయిలు రాణిస్తున్నారని స భాదృష్టికి తీసుకొచ్చారు. జిల్లా కేంద్రంలో ఆధునిక హంగులతో కొత్తగా స్టేడియం ని ర్మాణం చేపట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి హామీఇవ్వడం జరిగిందని తెలిపారు. కోచ్‌ల కొరత తీవ్రంగా ఉందని క్రీడా కోచ్‌లను నియమించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో ఉన్న స్పోర్ట్స్ అథారిటీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

● మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి

బాలానగర్, జూలై 30 : ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉండాలని ఎస్పీ జానకి సూచించారు. మంగళవారం జాతీయ రహదారిపై రాజాపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆమె తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్లో రికార్డులను తనిఖీ చేసి ఆవరణను పరిశీలించారు. మొక్కలను సంరక్షిస్తున్న ఎస్సై రవి, పోలీసు సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఫిర్యాదు చేసేందుకు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, సమస్యలను నిర్లక్ష్యం చేయరాదని హెచ్చరించారు. అలాగే శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిపట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. జాతీయ రహదారిపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జునగౌడ్, ఎస్సై రవి, బాలానగర్ ఎస్సై తిరుపాజీ, కృష్ణారెడ్డి, వరప్రసాద్, సుభాష్‌రాథోడ్, వెంకట్రాములు తదితర పోలీసులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి

మక్తల్/ఊట్కూర్, (నర్వ) జూలై 30 : మానవ అక్రమ రవాణాకు అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టి కృషితో అడ్డుకట్ట వేయాల ని ఎస్సై కుర్మయ్య అన్నారు. శుక్రవారం నర్వలో జెడ్పీ పాఠశాలలో బాలల సంరక్షణ విభాగం, ఇండియన్ జస్టిస్ మిషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో నర్సింహులు, శ్రావణ్ సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లల అక్రమ రవాణా నేరం

మహబూబ్‌నగర్, జూలై 30 : అక్రమంగా పిల్లలను, మహిళలను రవాణా చేయడం నేరమని మహిళా సాధికార కేంద్రం కోఆర్డినేటర్ అరుణ అన్నారు. రైల్వేస్టేషన్ ఆవరణలో అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు.

ప్రతి పాఠశాల నుంచి ఐదు నామినేషన్లు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 30 : పాఠశాలల నిర్వహణ పక్కాగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ సూచించారు. మంగళవారం ఆర్వీఎం సమావేశ మందిరంలో ఎంఈవోలు, మండల నోడల్ అధికారులు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ప్రతి నెలా విధిగా తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించాలన్నారు.

బీసీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఓబీసీ మోర్చా నాయకులు

నారాయణపేట, జూలై 30 : బీసీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనాభా ప్రాతిపదిక న బీసీ రిజర్వేషన్లు ఖరారు చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు.

బీసీ కులగణన చేపట్టాలి

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 30 : బీసీ డిక్లరేషన్ అమలు చేసి కులగణనను చేపట్టాలని బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కలెక్టరేట్ ఏవో శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు పద్మజారెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

హన్వాడ, జూలై 30 : మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం జిల్లా అధికారి భాస్కర్‌నాయక్ వెల్లడించారు. మండల ఆరోగ్యకేంద్రం, ఉపకేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి ప్రగతి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్స్ మరియు చెక్‌బుక్స్ పోయినవి

తేది: 30-07-2024

దండు నారాయణరెడ్డి S/o రాంరెడ్డి, R/o మరికల్ గ్రామము మరియు మండలము, నారాయణపేట జిల్లా, వయస్సు 63 సంలు అను నేను తమితో చేయి విన్నపము ఏమనగా, నా యొక్క భార్య డి లక్ష్మీ భర్త నారాయణరెడ్డి ఆమె యొక్క హౌస్ మరికల్ నుండి హైదరాబాద్‌కు బస్సులో వస్తున్నపుడు ఆమె బ్యాగ్ నందు నా యొక్క SBI సంతకం చేసిన 2 చెక్ బుక్స్ మరియు 50 రూపాయల బిలువైన స్టాంపు పేపర్స్, 100 రూపాయల స్టాంపు పేపర్స్, 3 వైట్ పేపర్లు మరియు 14,000/- రూ. అన్ని బ్యాగ్‌లో పెట్టుకొని హైదరాబాద్‌కు మరికల్ నుండి వెళ్లేటప్పుడు బ్యాగ్ మిస్ అయిపోయింది. 06-07-2024 నాడు పోయినది. హైదరాబాద్ చేరిన తర్వాత చూసుకున్నాము. మిస్సింగ్ అయినది. 08-07-2024 రోజున హైదరాబాద్ అత్తపూర్ బ్యాంక్ నందు నా యొక్క బ్యాంక్ ఖాత క్లోజ్ చేయించినాను. కాబట్టి మీరు విచారణ జరిపి మాకు న్యాయం చేయగలరని తమిని కోరనైనది.

సెల్ : 9440895292

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

రెండో విడుత రూ.215.44 కోట్లు

● కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 30 : రైతు రుణమాఫీ రెండో విడుతలో జిల్లావ్యాప్తంగా 21,589 మంది రైతుల ఖాతాల్లో రూ.215.44కోట్లు జమ చేయనున్నట్లు కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన రెండో విడుత రైతు రుణమాఫీ కార్యక్రమంలో మాట్లాడారు. లబ్ధిదారులైన రైతులకు రెండో విడుత రుణమాఫీకి సంబంధించిన నమూనా చెక్కును లాంఛనంగా అందజేశారు. జిల్లాలో మొదటి విడుతలో 35,108 మంది రైతు కుటుంబాలకు రూ.194.47 కోట్ల మేర లబ్ధి చేకూర్చగా, మలి విడుతలో 21,589 మంది రైతుకుటుంబాలకు రూ.215.44కోట్ల నిధులను వారి ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా సాఫీగా జరిగేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులకు వెంటనే కొత్త రుణాలు ఇచ్చి వారికి పంట పెట్టుబడి సాయం చేయాలని సూచించారు. అనంతరం బ్యాంకర్లతో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో తొలివిడతలో రుణమాఫీ డబ్బులు వచ్చిన రుణ ఖాతాల రెన్యూవల్ వివరాలు సేకరించారు. రెన్యూవల్ ప్రక్రియ మందకొడిగా ఉందని, వేగవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ భాస్కర్, డీఆర్‌డీవో నర్సింహులు, వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్, జిల్లా సహకారశాఖ అధికారి పద్మ, లీడ్‌బ్యాంక్ మేనేజర్ కల్వ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రెండోవిడుత రైతు రుణమాఫీ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

అరెస్టులతో అణచివేస్తారా?

● ఆశ, పంచాయతీ కార్మికుల అరెస్ట్
● ఖండించిన ప్రజాసంఘాలు

మమబూబ్‌నగర్, జూలై 30 : న్యాయం కోసం పోరాడితే అరెస్టులతో అణచివేస్తారా అని పలువురు ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వతీరును ఖండించారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని మంగళవారం చలో హైదరాబాద్ వెళ్తున్న ఆశ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ కార్మికులను బస్టాండ్ వద్ద అడ్డుకొని అరెస్ట్ చేశారు. అలాగే రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రైవేట్ వాహనాలను తనిఖీ చేసి మరీ అరెస్ట్ చేశారు. ప్రైవేట్ వాహనాలు వెళ్లకుండా నిర్భందించడంపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం టూటౌన్, వన్‌టౌన్, రూరల్ పోలీస్‌స్టేషన్లలో వందలాది మంది కార్మికులు, ఆశ కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. పోలీసులు కనీసం హక్కులపై పోరాడేందుకు కూడా అనుమతించకపోవడం తగదని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా ఉపాధ్యక్షుడు కిల్లె గోపాల్ మండిపడ్డారు.

కృష్ణలో..

కృష్ణ, జులై 30 : సమస్యలు పరిష్కరించాలని అసెంబ్లీని ముట్టడించడానికి వెళ్తున్న ఆశ కార్యకర్తలు, పంచాయతీ కార్మికులను ముందస్తుగా అరెస్టు చేశారు. చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

పేటలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్‌రాం

బాలానగర్‌లో..

బాలానగర్, జూలై 30 : మండలంలోని ఆశావర్కర్లను పోలీసులు మంగళవారం ముందస్తు అరెస్టు చేశారు. డిమాండ్ల సాధన కోసం అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం సొంత పూచీకత్తుపై విడిచిపెట్టినట్లు ఎస్సై తిరుపాజీ తెలిపారు.

నారాయణపేటలో

నారాయణపేట టౌన్, జూలై 30 : ఆశ, గ్రామ పంచాయతీ కార్మికుల కనీస వేతనం అమలు చేయాలని కోరితే ప్రభుత్వం పోలీసులతో అరెస్టులు చేయించడం దారుణమని సీఐటీయూజిల్లా కార్యదర్శి బాల్‌రాం విమర్శించారు. జిల్లాకేంద్రంలో అరెస్టయిన ఆశ, పంచాయతీ కార్మికులను పోలీస్‌స్టేషన్‌లో పరామర్శించి మాట్లాడారు. ఆశ కార్యకర్తలకు పారితోషికంవద్దు రూ.18వేలు అమలు చేయాలన్నారు. నిరసన చేపడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం తగదన్నారు.

మహబూబ్‌నగర్ ఆశా కార్యకర్తలను టూటౌన్‌లో పోలీసు స్టేషన్‌లో నిర్భంధించిన పోలీసులు

ధన్వాడలో..

ధన్వాడ/మరికల్, జూలై 30 : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. పంచాయతీ కార్మికులను ధన్వాడ, మరికల్‌లో పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

మక్తల్‌లో ఆశ కార్యకర్తలను అరెస్టు చేసిన పోలీసులు

ఆయకట్టు రైతుల హర్షం

● కెనాల్‌లో తుంగ తొలగింపు

తుంగను తొలగిస్తున్న కూలీలు

మాగనూర్, జూలై 30 : మాగనూరు మండలంలోని నేరడగం, సంగంబండ రిజర్వాయర్ కింద ఆయకట్టుకు సాగునీరు అందక ఎండిపోతున్నదని మాగనూరు, కృష్ణ ఆయకట్టు రైతులు ఆవేదన చెందారు. ఈ విషయమై 'నమస్తే తెలంగాణ'లో 'ఎండుతున్న చివరి ఆయకట్టు' అనే కథనాన్ని ప్రచురించింది. ఇందుకు ఇరిగేషన్ అధికారులు స్పందించి మంగళవారం 8మందితో కెనాల్‌లో తుంగను తొలగింపజేశారు. ఈ సందర్భంగా డీఈ సురేశ్‌కుమార్ మాట్లాడుతూ.. కుడి, ఎడమ కాల్వలో తుంగ ఏపుగా పెరిగిందని, తొలగించేందుకు నాలుగు రోజుల సమయం పడుతుందన్నారు.

వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత

● కలెక్టర్ సిక్తా పట్నాయక్

చెక్కులు పంపిణీ చేస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్,

నారాయణపేట టౌన్, జూలై 30 : ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో రైతు రుణమాఫీ రెండో విడుత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడుతగా 28,684 మంది రైతులకు రూ.165.45 కోట్లు, రెండోవిడుతగా 18,496 మంది రైతులకు రూ.181.83 కోట్లు ప్రభుత్వం విడుదల చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్‌సుధాకర్ పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు పరిశీలన..

పట్టణ శివారులోని పగిడిమారి రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డును మంగళవారం కలెక్టర్ సిక్తాపట్నాయక్, అదనపు కలెక్టర్ మంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, ఇంజినీర్ మహేశ్, హెల్త్ అసిస్టెంట్ చెన్నకేశవులు పాల్గొన్నారు.

వసతులతో పాఠశాలల అభివృద్ధి

మక్తల్, జూలై 30 : ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు శిక్షణ కలెక్టర్ గరిమానరుల అన్నారు. మంగళవారం మక్తల్ మండలంలోని చిట్యాల ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 210 మంది విద్యార్థులకు కేవలం ఐదుగురు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని హెచ్‌ఎం సవిత ట్రైనీ కలెక్టర్‌కు తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖాళీలను భర్తీ చేసేందుకు విద్యాశాఖ చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోవిందరావు, ఎంపీవో రహ్మతుల్లా, ఏపీవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సాహితి శిఖరం సినారె

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 30 : డా.సింగిరెడ్డి నారాయణరెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం పీయూలో ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో పీయూ తెలుగుశాఖ విభాగాధిపతి సంధ్యారాణి, అధ్యాపకులు రవీందర్‌గౌడ్, రఘు, పీఆర్వో శేకుంటి రవికుమార్ పాల్గొన్నారు.

పాఠశాలలో వంటసామగ్రి చోరీ

మాగనూర్, జూలై 30 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంట సామగ్రి చోరీకి గురైనట్లు జీహెచ్‌ఎం మురళీధర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. వంట గదిలోని రెండు వంట చేసుబోగస్లు చోరీ చేసినట్లు తెలిపారు. హెచ్‌ఎం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై మన్నన్ తెలిపారు.

ఆయిల్‌పాంపై అవగాహన

దామరగిద్ద, జూలై 30 : మండలంలోని వత్తుగుండ్లలో మంగళవారం ఉద్యానశాఖ అధ్వర్యంలో రైతులకు ఆయిల్‌పాం పంట సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహణ ఖర్చు, బిందు సేద్యం పరికరాల సబ్సిడీ తదితర వివరాలను ఉద్యానశాఖ మండల క్షేత్రాధికారి వినోద్ తెలిపారు.

బోనాలతో బైలెల్లి..



గోప్లాపూర్‌లో ఊరేగింపుగా వస్తున్న బోనాలు

దేవరకద్ర, జూలై 30 : మండలంలోని పెద్దరాజయ్యూర్, చిన్నరాజమూర్, నాగన్నపల్లి, మిన్గవానిపల్లి గ్రామాల్లో పోచమ్మతల్లి బోనాల ఉత్సవాలు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈదమ్మ బోనాలు

మిడ్జిల్, జూలై 30 : ఈదమ్మ బోనాలను వేములలో నిర్వహించారు. కాడెద్దులతో ఈదమ్మ ఆలయంలో ప్రదర్శనలు చేశారు.

కోటమైసమ్మ బోనాలు..

బాలానగర్, జూలై 30 : మండలంలోని కేతిరెడ్డిపల్లిలో కోటమైసమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి బోనాలను సమర్పించారు.

ఎల్లమ్మ ఆలయంలో

నారాయణపేట టౌన్, జూలై 30 : ఆషాఢమాసాన్ని పురస్కరించుకొని కొండారెడ్డిపల్లి ఎల్లమ్మ ఆలయంలో స్వకులసాలి సమాజ్ ఆధ్వర్యంలో పూజా నిర్వహించారు.

ధన్వాడలో..

ధన్వాడ, జూలై 30 : మండల కేంద్రంలో గీతాపారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో కట్టమీది ఎల్లమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

నవాబపేట మండలంలో..

కేతిరెడ్డిపల్లిలో బోనాలతో మహిళలు

నవాబ్‌పేట, జూలై 30 : మండలంలోని కారుకొండ, కూచూర్, దాయపంతులపల్లి గ్రామాల్లో మంగళవారం పోచమ్మ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, జూలై 30 : పట్టణ పరిధిలోని గోప్లాపూర్ గ్రామంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాల పండుగను నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

స్థానికులకే అవకాశం కల్పించాలి

మరికల్, జూలై 30 : కేజీబీవీలో మరికల్ మండలానికి చెందిన విద్యార్థులకే అవకాశం కల్పించాలని ఏబీవీపీ, బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకులు ఇతర మండలాలకు చెందిన వారిని పాఠశాలలో చేర్చుకోవాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. మండలంలోని విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మికి వినతిపత్రం అందచేశారు.

ఎల్‌వోసీ అందజేత

మూసాపేట(అడ్డాకుల), జూలై 30 : బాధిత కుటుంబ సభ్యులకు రూ.2.50 లక్షల ఎల్‌వోసీని మంగళవారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అందజేశారు. మండలంలోని రాచాలకు చెందిన బొక్క బుచ్చన్న నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

జడ్చర్ల, జూలై 30 : జడ్చర్లలోని తాసీల్దార్ కార్యాలయంలో మంగళవారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను తాసీల్దార్ సత్యనారాయణరెడ్డి 24 మందికి పంపిణీ చేశారు.

అండర్‌పాస్‌ను మార్చాలి

మూసాపేట, జూలై 30 : మండలంలోని జానంపేట గ్రామస్తులు మంగళవారం ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్టు డైరెక్టర్ గుప్తకు వినతిపత్రం అందజేశారు. జానంపేటలో ఎన్‌హెచ్44పై నిర్మించిన అండర్‌పాస్ ప్రయోజనకరంగా లేకపోవడంతో ఎన్నో ప్రమాదాలు జరిగి ఎంతోమంది గ్రామస్తులు మరణించారు. అండర్‌పాస్ నిర్మాణానికి సర్వే చేస్తుండడంతో గ్రామస్తులు ఎన్‌హెచ్ఏఐ పీడీ కలిశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ బండా వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య, మాజీఉపసర్పంచ్ అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థికి బంగారు పతకం

అద్నానుద్దీన్‌ను సన్మానిస్తున్న కళాశాల వైస్‌ప్రిన్సిపాల్, అధ్యాపకులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 30 : జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్‌పల్లి ఎంబీఎస్ ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో బీఏ(హెచ్‌ఈపీ) ప్రథమ సంవత్సరం విద్యార్థి ఎండీ అద్నానుద్దీన్ క్రికెట్‌లో గోల్డ్‌మెడల్ సాధించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణగౌడ్ తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థి అద్నానుద్దీన్‌ను సత్కరించారు. ఇండో-నేపాల్ ఖోలో భారత్ యూత్ గేమ్స్ ఇంటర్నేషనల్ సిరీస్-2024లో భాగంగా ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు జరిగిన టోర్నమెంట్‌లో విద్యార్థి పాల్గొన్నాడని తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ డా.సత్యభాస్కర్‌రెడ్డి విద్యార్థికి రూ.వెయ్యి నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాములు, నర్సింహులు, వెంకటయ్య, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం

● ఎస్పీ యోగేశ్‌గౌతమ్

నారాయణపేట, జూలై 30 : రక్తదానం మహాదానమని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తలసేమియా, క్యాన్సర్, ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన, మెడికల్ ఎమర్జెన్సీ పేషెంట్లకు రక్తం అవసరం ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, ఎస్సై వెంకటేశ్వర్లు, యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మధు, జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, డైరెక్టర్ గణేశ్, మనోజ్, శివ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కౌడిపీర్ల నిమజ్జనం

దేవరకద్ర, జూలై 30 : మండలంలోని గుడిబండ గ్రామంలో ఏర్పాటు చేసిన కౌడిపీర్ల ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. గ్రామంలోని పీర్ల చావిడి దగ్గర ప్రతిష్ఠించిన మౌలాలి, హుస్సేన్ ఆలం, హసేన్‌ఆల, ఇమామ్ ఖాసీం తదితర పీర్లకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారుర.

పట్టాదారుడికి తెలియకుండానే స్లాట్ బుకింగ్

నిరసన తెలుపుతున్న దొడ్డె చెన్నయ్య కుటుంబ సభ్యులు.

గండీడ్, జూలై 30 : పట్టాదారునికి తెలియకుండానే కొందరు గుర్తుతెలియని వ్యక్తులు భూమి రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు స్లాట్ బుక్ చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని వెన్నాచేడ్‌కు చెందిన దొడ్డె చెన్నయ్యకు పెద్దవార్వల్ శివారులో సర్వేనెంబరు 175లో 3ఎకరాల 39గుంటల భూమి ఉంది. ఈ భూమిని తన కుమారులకు రిజిస్ట్రేషన్ చేసేందుకు సోమవారం మీసేవా కేంద్రానికి వెళ్లగా, ఇంతకు ముందే ఈ సర్వే నెంబర్‌పై స్లాట్ బుక్ అయినట్లు చూపించడంతో దొడ్డె చెన్నయ్య కుమారుడు దొడ్డె నవీన్ తమకు న్యాయం చేయాలని తాసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిసి అనంతరం తాసీల్దార్‌కు ఫిర్యాదు చేశాడు.

భగీరథ నీటి సరఫరాలో అంతరాయం

మహ్మదాబాద్, జూలై 30 : మహబూబ్‌నగర్ నుంచి చించోళి వరకు ఎన్‌హెచ్-167 రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నారు. ఇందులో భాగంగా మహ్మదాబాద్‌లో ఇండియన్ పెట్రోల్ పంప్ వద్ద పైప్‌లైన్ మార్చుతో మహ్మదాబాద్ మండలంలోని 22 గ్రామాలకు మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చల్మారెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.

నాయీ బ్రాహ్మణులను ఆదుకోవాలి

నారాయణపేట, జూలై 30 : ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకోవాలని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సత్యనారాయణస్వామి ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.సమావేశంలో నాయకులు నర్సింహులు, రాము, గోపాల్, రవి, మల్లికార్జున్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

నారాయణపేట రూరల్, జూలై 30 : మండలంలోని కొల్లంపల్లి, జాజాపూర్ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా ప్రధా